
సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
శుక్రవారం, మే 10, 2024
డిజిటల్



నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం రాకముందు అత్తాడుగువర్గాల వారికీ ఎటువంటి హక్కులు లేవని, రాజ్యాంగం వచ్చాకే మనకు హక్కులు వచ్చాయన్నారు. ఈ రాజ్యాంగం మన కోసం మనం రాసుకోవడానికి అనేకమంది తమ రక్తాన్ని ధారాబోశారని, బీజేపీ అగ్ర నేతలు రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగా చెబుతున్నారన్నారు రాహుల్ గాంధీ. మోడీ, ఆర్ఎస్ఎస్ ఈ రాజ్యాంగాన్ని మార్చాలని అంటుందని, రాజ్యాంగాన్ని రక్షించే బాధ్యత మాదని ఆయన వ్యాఖ్యానించారు. మనకి ఓటు వేసే హక్కు రాజ్యాంగం ఇచ్చిందని, మోడీ ప్రభుత్వ సంస్థలన్నీ ప్రయివేటు పరం చేస్తున్నారన్నారు. రిజర్వేషన్లు తీసేయడానికే మోడీ ఇలా కుట్ర చేస్తున్నారని, రిజర్వేషన్లు తీసేయాలని బీజేపీ అంటుందన్నారు. 50 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తేల్చి చెప్పారు.

- తెలంగాణ ప్రభ, నర్సాపూర్

## రాజ్యాంగాన్ని రక్షించే బాధ్యత మాది

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

నర్సాపూర్‌లో కాంగ్రెస్ జన జాతర సభ

- ఓట్లు అడుక్కునే బిచ్చగాళ్ళను ఆ దేవుడు కూడా క్షమించడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలన్న సీఎం
- మోదీ పదేళ్ల పాలనలో ఇచ్చింది గాడిదగుడ్డు అన్న ముఖ్యమంత్రి

2 లో



నేరాల నిర్మూలన కోసమే

## 'కమ్యూనిటీ కాంటాక్ట్'

సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

2 లో



మద్యం పాలసీ కేసులో

## కవిత బెయిల్ పిటిషన్

నేడు ఢిల్లీ హైకోర్టులో విచారణ

4 లో




3 లో

## చేనేత రంగాన్ని కాపాడే బాధ్యత మాదే

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు



## కేసీఆర్ బస్సుయాత్రకు సిరిసిల్ల సిద్ధం

నేడు కార్మిక క్షేత్రానికి గులాబీ బాస్

4 లో

తెలంగాణ ప్రభ

# దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి

## నర్సాపూర్‌లో కాంగ్రెస్ జన జాతర సభ సీఎం రేవంత్‌రెడ్డి

**తెలంగాణ ప్రభ, (నర్సాపూర్)** : 'దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలి. పోలింగ్ బూత్‌లో ఓట్ల కోసం అడుక్కునే బిచ్చగాళ్లలాగా (మీరు)... రాముడినో, హనుమంతుడినో వాడుకుంటున్నారంటే మిమ్మల్ని ఆ దేవుడు కూడా క్షమించడని చెప్పి బీజేపీ వాళ్లకు చెబుతున్నా' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ... ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీకి రాముడు, హనుమాన్ జయంతి, బతుకమ్మ, బోనాల పండుగలు గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు. మన తాతలు, తండ్రులు ఈ పండుగలు చేయలేదా? అని ప్రశ్నించారు.



కేసీఆర్ వయస్సు మీద పడిందని... ఇప్పటికైనా ఆయన బుద్ధి తెచ్చుకోవాలన్నారు. ప్రజలు ఆయనను బండకేసి కొట్టారని, తిరస్కరించారని... ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్ కూడా రాదన్నారు. మెదక్ నుంచి నీలం మధును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మధును గెలిపిస్తే మెదక్ ప్రాంతానికి మేలు జరుగుతుందన్నారు. ఈ పదేళ్లలో మోదీ మనకు ఇచ్చింది గాడిద గుడ్డు మాత్రమేనని ఎద్దేవా చేశారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గానికి గొప్ప చరిత్ర ఉందన్నారు. 1980లో మెదక్ నుంచి ఇందిరాగాంధీ ఘన విజయం సాధించి... ప్రధాని అయ్యారని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ ఉన్నప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. బీహెచ్ఈఎల్, ఇతర పరిశ్రమలు వచ్చినట్లు తెలిపారు. గత పాతికేళ్లుగా మెదక్ లోక్ సభ స్థానం బీఆర్ఎస్, బీజేపీ చేతిలో నలిగిపోయిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మల్లన్న సాగర్ కోసం భూములు గుంజుకున్నారని మండిపడ్డారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు, వెంకట్రామిరెడ్డిలు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. కరీంనగర్ నుంచి వెంకట్రామిరెడ్డిని తీసుకువచ్చి ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారన్నారు.



## రాముని పేరు చెప్పి ఓట్లు అడగడం సబబేనా

**ఎంపీ అభ్యర్థి గుర్రపు మచ్చేందర్**

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జహీరాబాద్ ఏఐఎస్‌బీ అభ్యర్థి గుర్రపు మచిందర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ.. పదవులు ముఖ్యం కాదు.. ప్రజల కోసం పనిచేయడమే తన లక్ష్యమని అన్నారు. రాముడు అందరివాడని కానీ కొందరు రాముని పేరు చెప్పి ఓట్ల అడుక్కుంటున్నారని ఆయన అన్నారు. 9 సంవత్సరాలుగా ప్రధానమంత్రి ఉన్న నరేంద్ర మోడీ ఇప్పటివరకు ఎందుకు మీడియా ముందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. పది సంవత్సరాలగా బిఆర్ఎస్ ఎంపీగా ఉండీ బి ఆర్ఎస్ అధికారం కోల్పోగానే తన బిజినెస్లను కాపాడు కోవడం కోసం మాత్రమే బిజెపిలో పార్టీలో చేరారె తప్పు పనిచేయడం కోసం కాదని ఆయన అన్నారు. కావున బడుగు బలహీన వర్గాల అభ్యర్థిగా బరిలో ఉన్న తనను సింహం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

## కోటగిరి మైనార్టీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు



**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఎంపీసీ బైపిసి కోర్సుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్ ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీల 60 సీట్లు ఎస్సి 4, ఎస్టీ 4, బిసి 10 ,ఓసీలకు 2 సీట్లు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. 10వ తరగతి పూర్తి చేసిన వారు సకాలంలో అడ్మిషన్ చేసుకోగలరని ఆయన విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు కోరారు.



## కోడిచర్లలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలంలోని కోడిచర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింట తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు ఓటర్లకు కోరారు. కార్యక్రమంలో మల్లేష్ ముచ్చ శేఖర్ పున్నె సాయిలు బిఆర్ఎస్ గ్రామ కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నిర్మూలన కోసమే 'కమ్యూనిటీ కాంటాక్ట్'

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి**

**సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి**

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** నేరాల నియంత్రణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహిస్తున్నామని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి గురువారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ఉన్నది ప్రజల రక్షణకే అని, ప్రజలకు పోలీసులు భద్రత, భరోసా కల్పించ డానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తు లు అనుమానాస్పదంగా కనిపిస్తే, పోలీసులకు లేదా డయల్100 కి సమాచారం అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు తమ ఓటు ప్రశాంత వాతవరంలో వినియెగించుకోవాలని,ఎన్నికల సందర్భంగా ప్రజలు యువకుల రెచ్చగొట్టే మాటలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని,యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.గ్రామాల్లో కి గంజాయి మూలాలు రాకుండా చూసుకోవలసిన బాధ్యత గ్రామ ప్రజలాదే అని అలాంటి సమాచారం ఉంటే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు.గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఐ సదన్ కుమార్, ఎస్.ఐ సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.





## సింగారం ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** మండలంలోని సింగారం గ్రామంలో గల దుర్వేషావలి దర్గా ఉత్సవాలకు రావాలని బుధవారం రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు , ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు నిర్వాహకులు షేక్ అజీజ్ ఆధ్వర్యంలో ముస్లిం కమిటీ సోదరులు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు షేక్ అజీజ్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఉరుసు ఉత్సవాలలో భాగంగా కవ్వాలి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని అన్నారు. మన రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి చాలామంది భక్తులు ప్రతి సంవత్సరం తమ మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు రెండు రోజుల పాటు హాజరవుతారన్నారు. భక్తులందరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందన్నారు. 15వ తేదీన రాత్రి 8 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ను , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఆహ్వానించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి , మర్రి శ్రీనివాస్ రెడ్డి కి నాయకులు జి మల్లేశం బండారి బాల్‌రెడ్డి, ఎల్లారెడ్డిపేట మండలం ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ షాదుల్లా, కాంగ్రెస్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సాహెబ్, మసీద్ కమిటీ ఉపాధ్యక్షులు సయ్యద్ లాల్ మహమ్మద్, మహమ్మద్ ఫజల్, కోశాధికారి లారి హైమద్, పాల్గొన్నారు.

# చేనేత రంగాన్ని కాపాడే బాధ్యత మాదే

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల
- సిరిసిల్లలో చేనేత అనుబంధ సంఘాలు ఆత్మీయ సమ్మేళనం



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** సిరిసిల్ల నేత కార్మికులకు రావలసిన బకాయిలు అందించి పరిశ్రమను కాపాడే బాధ్యత తమదేనని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. గురువారం సిరిసిల్లలో మరమగ్గాల, అనుబంధ పరిశ్రమల నిర్వాహకులు కార్మికులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనవెలిచాలా రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల నేత కార్మికులను ఆదుకుంటుదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే పరిశ్రమకు రావలసిన బకాయిలను చెల్లిస్తామని అన్నారు. ప్రస్తుత నేత కార్మికుల దుస్థితి కి గత ప్రభుత్వం ఆలంభించిన విధానాలే కారణమని విమర్శించారు. అధికారంలో ఉండి కూడా బిఆర్ఎస్ బిజెపిలో ఏమీ చేయలేకపో యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల నేత కార్మికులను తయారుచేసినా ఉత్పత్తులకు మార్కెట్ కల్పించే ప్రణాళికతో ముందుకు సాగుతుందని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులకు నేత కార్మికులకుల గురించి మాట్లాడే అర్హత కూడా లేదని అన్నారు. నేత కార్మికుల బకాయిల విషయంలో గతంలోనే అనేకమార్లు ప్రభుత్వంతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల బకాయిలను విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కోడ్ ముగిసినసిన వెంటనే పూర్తిస్థాయిలో బకాయిలు చెల్లిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసిందని అన్నారు. నూరు శాతం సోలార్ సబ్సిడీ అందేలా చూస్తామన్నారు. వారణాసి టెక్స్ టైల్ పరిశ్రమకు ఏటా 1000 కోట్లు ప్రధాని నరేంద్ర మోడీ కేటాయిస్తున్నారని ఈ విషయంలో సిరిసిల్ల పరిశ్రమలోని నేత కార్మికుల ఆకలికేకలు బండి సంజయ్ కి వినిపిస్తలేవా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, నాయకులు సంగీతం శ్రీనివాస్, కనవేని చక్రధర్ రెడ్డి, నాగుల సత్యనారాయణ గౌడ్, కాముని వనిత, సిరిసిల్ల మరమగ్గాల అనుబంధ సంఘాలు నాయకులు మండల సత్యం, తాటిపాముల దామోదర్, సిఐటియు నాయకులు ముషాం రమేష్, సిపిఐ నాయకులు గుంటి వేణు, పంతం రవి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమంలోని పలువురు కార్మికులు పాల్గొన్నారు.



## వెలిశాల రాజేందర్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం కో ఇంచార్జీ కొండూరి గాంధీ బాపు

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఇంచార్జీ కొండూరి గాంధీ బాపు కోరారు. గంభీరావుపేట మండలం సముద్ర లింగాపురం గ్రామం లోని సింగసముద్రంలో నాగంపేట, మల్లుపల్లి, గ్రామాల్లో గురువారం కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కో ఇంచార్జీ కొండూరి గాంధీ బాపు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. కొండూరి గాంధీ బాపు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని మోసం చేసిందని, దళిత బంధు పేరుతో దళిత ప్రజలను మోసం చేశారని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు స్థలం ఉంటే ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందని స్థలం లేని వారికి కూడా లక్ష రూపాయలతో స్థలం కొనుగోలు చేసి ఇస్తుందని తెలిపారు, పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని, అన్ని వర్గాల వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించారో, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలు మంచి ఫలితాలను అందిస్తారని ఆశిస్తున్నామని తెలిపి కూలీలకు అల్పాహారం, మజ్జిగ, కూల్ డ్రింక్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో నాగంపేట ఎంపిటిసి మెర్గు నాగభూషణం, గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరు సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి పటేల్, రాగుల అంజిరెడ్డి,భూమరాజం,సామలేటి రాజేందర్ అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

### ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** బాన్సువాడనియోజకవర్గంలోని పొతంగల్ మండలంలోని కల్లూరు లింగాపూర్ జల్లాపల్లి జల్లాపల్లి ఫారం, పోతంగల్ కోటగిరి గ్రామాలలో పర్యటించి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచార భాగంలో ఓటర్లకు ప్రజలకు కోరారు. 10 ఏళ్లలో చేసిన అభివృద్ధి పనులను ఆయన వివరించారు. నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన పథకాలను నెరవేర్చారాన్ని ప్రజలను అడిగారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన పథకాలను ఆయన చదివి వినిపిస్తూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు పదిహేను వేలు, కింటాకు 500 రూపాయలు బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్, కౌలు రైతుకు ఎకరాన పదిహేను వేలు, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరంకు 12000, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ద్వారా లక్షతో పాటు తులం బంగారం, మహిళలకు 2500 రూపాయలు,ఆసరా పింఛన్ నెలకు 2000 నుండి 4000 వరకు పెంచుట, ఎక్కడ అమలు చేశారని ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని ఆయన అన్నారు. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధిని చూసి జహీరాబాద్ అభ్యర్థిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, జడ్పిటిసి శంకర్ పటేల్ జిల్లా కోప్షన్ మెంబర్ సిరాజ్ ఉమ్మడి మండలాల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఎజాజ్ ఖాన్ , మాజీ ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ అమీద్ సహకార సంఘం అధ్యక్షులు కూచి సిద్దు మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ శ్రీధర్ బాబు అనిల్ కులకర్ణి , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

- ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు
- బాన్సువాడ నియోజక వర్గ ఇంఛార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి


**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని హరిజనవాడ కాలనీలో సహకార సంఘం సొసైటీ మహిళా డైరెక్టర్లు కన్నం లక్ష్మీ, పెంట సాయవ్వతో పాటు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఎన్నికల్లో చేపట్టబోయే పథకాలను వివరించారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను, కార్యకర్తలను ఆయన కోరారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం మహిళలకు 2500 ,గ్యాస్ సిలిండర్ 500 రూపాయలు, రైతులకు వరి ధాన్యంపై బోనస్ 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు ఒక్క లక్ష రూపాయలతో పాటు తులం బంగారం , ఇల్లులేని నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ డిసిసి ఉపాధ్యక్షులు గంగాధర్ దేశాయ్ ఎంపీటీసీ కొట్టం మనోహర్ సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి కిషోర్ బాబు బర్ల మధు పొతంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల శంకర్ మాజీ ఎంపీటీసీ సలీం జంగం సాయిలు,ఇందూర్ సాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మోడీని కలవడం ఆనందంగా ఉంది

- కోనేటి సాయిలు

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలవడం ఎంతో ఆనందంగా ఉందని ఉత్సాహాన్ని మరింత నింపిందని ఎస్ టి మోర్చా జిల్లా అధ్యక్షులు కోనేటి సాయిలు అన్నారు. బుధవారం వేములవాడకు పార్లమెంటు ఎన్నికల లో భాగంగా వేములవాడలో జరిగే బహిరంగ సభకు ప్రత్యేక ఆహ్వానితులుగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ వచ్చిన సందర్భంగా మొదటగా రాజరాజేశ్వర ఆలయాన్ని దర్శించుకునే సందర్భంగా స్వాగతం పలకడానికి పలువురు కార్యకర్తలను జిల్లా బిజెపి నాయకత్వం ఏర్పాటు చేయగా అందులో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన కోనేటి సాయిలు ఈ విధంగా కలుసుకున్నారు.ఇలాంటి అవకాశం భారతీయ జనతా పార్టీలో ఉంటుందని తనకు దక్కడం గౌరవంగా ఉందన్నారు.



## గ్రామాల్లో జోరుగా
# కాంగ్రెస్ ప్రచారం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు ను చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గురువారం రోజు ఇంటింటా ప్రచారం నిర్వహించారు ప్రచార కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి మండల అధికార ప్రతినిధి పందిర్ల శ్రీనివాస్ గౌడ్ నాయకులు మిర్యాల కార్ చందు గంట దేవయ్య రాజు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు
# ఆర్థికసాయం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని పోచారం కాలనీలో సున్నం పురుషోత్తం తల్లి మరణించడంతో రవి యువసేన ఆధ్వర్యంలో అంత్యక్రియల కోసం వారి కుటుంబ సభ్యులకు తేల రవి యువసేన కమిటీ సభ్యుల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు బీమసాయిరెడ్డి హనుమాన్లు సాయిలు దశరథ్ భీమ్రావు నాగేష్ చిన్న అరవింద్ శ్రీకాంత్ నాగేష్ తదితరులు ఉన్నారు.



## బోయినపల్లిని
## అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** మండల కేంద్రంలోని గాంధీ ఏరియాలో గురువారం ఎంపీటీసీ పందిర్ల నాగరాణి పర్శ రాములు గౌడ్ ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేసి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఎడ్ల సందీప్ నాయకులు గంట బాలా గౌడ్ గడ్డమీద లావణ్య కోడిమోజు దేవేందర్ మెగి నరసయ్య గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బస్సుయాత్రకు సిరిసిల్ల సిద్ధం

- నేడు కార్మిక క్షేత్రానికి గులాబీ బాస్
- రోడ్ షో కోసం భారీగా ఏర్పాట్లు
- కొత్త చెరువు నుండి నేతన్న చౌక్ వరకు రోడ్ షో
- నేతన్న చౌక్ వద్ద ప్రసంగించనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- కనివిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తున్న నాయకులు



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** కార్మిక క్షేత్రం సిరిసిల్ల పట్టణం గులాబీ అధినేత కేసిఆర్ రాకకోసం సిద్ధమైంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ బస్సు యాత్ర శుక్రవారం సిరిసిల్లకు చేరుకుంటుంది. స్థానిక కొత్తచెరువు నుండి నేతన్న చౌక్ వరకు నిర్వహించనున్న రోడ్ షో లో గులాబీ బాస్ కెసిఆర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. కెసిఆర్ పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ నేతలు సిరిసిల్లలో భారీగా ఏర్పాట్లు చేశారు. రోడ్ షో కొనసాగుతున్న ప్రాంతాల్లో గులాబీ జెండాలతో అలంకరించారు. రోడ్ షోలో వెయ్యి మంది కళాకారులతో కవాతు నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. కెసిఆర్ పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. వేలాదిగా జనం రోడ్ షో కు రానున్న సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో రేపు మధ్యాహ్నం నుంచే ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని అందుకు ప్రయాణికులు సహకరించాలని కోరారు. జిల్లా ప్రజలు, గులాబి శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వచ్చి రోడ్ షో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరు ప్రవీణ్, రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, తదితర నాయకులు ఉన్నారు.

# మద్యం పాలసీ కేసులో కవిత బెయిల్ పిటిషన్

- నేడు ఢిల్లీ హైకోర్టులో విచారణ
- కవిత తరపున పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాదులు
- రౌస్ అవెన్యూ కోర్టులో బెయిల్ రాకపోవడంతో పైకోర్టుకు కవిత



**తెలంగాణ ప్రభ, (ఢిల్లీ) :** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బెయిల్ కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై కోర్టు నేడు విచారణ చేపట్టనుంది. బెయిల్ ఇవ్వాలని కవిత రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రత్యేక కోర్టు ఆమె బెయిల్ పిటిషన్‌ను ఇటీవల తిరస్కరించింది. దీంతో ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. గురువారం ఆమె తరపున న్యాయవాదులు పిటిషన్ వేశారు. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్లలో కవిత ఒకరని... అందుకే ఆమెకు బెయిల్ ఇవ్వాలని రౌస్ అవెన్యూ కోర్టును కోరారు. అంతేకాకుండా మహిళగా పీఎంఎల్ఏ సెక్షన్–45 ప్రకారం బెయిల్ పొందే అర్హత ఆమెకు ఉందని కోర్టుకు తెలిపారు. అయితే కవితకు బెయిల్ ఇచ్చేందుకు రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. మార్చి 15వ తేదీన ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేశారు. నాటి నుంచి ఆమె తీహార్ జైల్లో ఉన్నారు. న్యాయస్థానం పలుమార్లు ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగించింది. ఏప్రిల్ 11న సీబీఐ అధికారులు కూడా కవితను అరెస్ట్ చేశారు. ఈడీ, సీబీఐ కేసుల్లో ఆమెకు బెయిల్ లభించడం లేదు.

# కాంగ్రెస్ ప్రచారం

**కాంగ్రెస్ మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కొంపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్ తో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివ రెడ్డి కొంపల్లి మున్సిపాలిటీ లో ఎన్నికల ప్రచార రోడ్ షోలో పాల్గొన్నారు. లోక్ సభ ఎన్నికల్లో సునీతారెడ్డిని అత్యధిక భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలా విధంగా నే రేపు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 5 సూత్రాల సంక్షేమ పథకాలను వార్డు ప్రజలకు తెలుపుతూ ప్రచారం చేయడం జరిగింది.**

- తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)

